బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు

కథలాపూర్, సెప్టెంబర్ 10: కథలాపూర్, కొడిమ్యాల, పెగడపల్లి, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల తహసీలార్లు మంగళవారం కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. కథలాపూర్ తహసీల్దార్‌గా వెన్న వినోద్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ముంతాజిబొద్దీన్ బీర్‌పూర్ మండలానికి బదిలీ కాగా, నిజామాబాద్ జిల్లాలో డీటీగా పని చేసిన వినోద్ ఉద్యోగోన్నతిపై వచ్చారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 10: తహసీల్దార్‌గా జీ రమేశ్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం ఆయన లక్ష్మీనరసింహస్వామి, మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామివార్లను దర్శించుకున్నారు. తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన రాజమణి కోరుట్ల డీఏవోగా బదిలీపై వెళ్లారు.

పెగడపల్లి, సెప్టెంబర్ 10: తహసీల్దార్‌గా బీ రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ మెట్‌పల్లికి బదిలీ కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో డీటీగా పని చేసిన రవీందర్ ఇక్కడికి ఉద్యోగోన్నతిపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్‌కు డీటీ రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

సారంగాపూర్, సెప్టెంబర్10: సారంగాపూర్ తహసీల్దార్‌గా వరందన్, బీర్‌పూర్ తహసీల్దార్‌గా ముంతాజీబోద్దిన్ బాధ్యతలు స్వీకరించారు. సారంగాపూర్‌లో పనిచేసిన రమేశ్ కొడిమ్యాలకు, బీర్‌పూర్‌లో పని చేసిన శ్రీనివాస్‌ను జగిత్యాల రూరల్‌కు బదిలీ అయ్యారు. వారి స్థానంలో వచ్చిన అధికారులు బాధ్యత లు స్వీకరించగా, కార్యాలయాల సిబ్బంది వారిని అభినందించారు. ఇక్కడ డీటీలు లాస్య శ్రీ, శ్రీనివాస్, ఆర్ఐలు భాస్కరాచారి, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

హెచ్ఐవీపై అవగాహన తప్పనిసరి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్10: హెచ్ఐవీపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మెట్‌పల్లి ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింట్ సెంటర్ (ఐసీటీసీ) కౌన్సిలర్ అంగరి రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనుమానం ఉన్నవాళ్లు ఆందోళన చెందకుండా మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలోని ఐసీటీసీ విభాగంలో సంప్రదిస్తే ఉచితంగా నిర్ధారణ పరీక్షలు చేస్తారని తెలిపారు. ఇక్కడ ఎన్‌జీవో సిబ్బంది రవళి, పిల్లి రాణి, హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మెట్‌పల్లి: చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

పెగడపల్లి: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

సారంగాపూర్: అర్పల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘ నాయకులు

ఆదర్శం.. చాకలి ఐలమ్మ

- జిల్లా వ్యాప్తంగా వీర వనిత వర్ధంతి
- నివాళులర్పించిన అధికారులు, నేతలు

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా జరుపుకొన్నారు. ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు రజక సంఘం నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ సేవలు ఎనలేవనివని.. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

కోరుట్ల: ఐలమ్మ వర్ధంతిలో పాల్గొని నినదిస్తున్న చైర్‌పర్సన్, అధికారులు, ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 10: మెట్‌పల్లి పట్టణంలో రజక సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు బీమిడి గంగారాం, పిప్పెర రాజ్‌కుమార్, వన్నెల శశి, కలిగోట వేణు, వన్నెల సాయిలు, హంసయ్య, దొడ్డిపట్ల శ్రీనివాస్, బుచ్చయ్య, రాజయ్య, రాజమురళి, లక్ష్మణ్, లక్ష్మీనర్సయ్య, రవి, అశోక్, నరేశ్, శేఖర్ ఉన్నారు.

మేడిపల్లి, సెప్టెంబర్ 10: మేడిపల్లి, భీమారం మండలాల్లో చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు. ఇక్కడ మాజీ సర్పంచులు క్యాతం వరలక్ష్మి, చెక్కపెల్లి అరుణ, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, తౌటి తిరుపతిరెడ్డి, చిట్యాల సురేశ్, నాయకులు గోస్కి మధు, దోనకంటి రాజరత్నకర్‌రావు, మిట్టపెల్లి భూమారెడ్డి, అంగడి ఆనంద్‌కుమార్, చేపూరి నాగరాజు, ఎండీ రాజబోస్, చెక్కపెల్లి రఘు, చెక్కపెల్లి సంజీవ్, జీవన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు కొత్తకొండ శ్రీనివాస్, ఒడ్నాల జితేందర్, రాజు, సంతోష్, సాయి, మల్లేశం, సత్తయ్య, శ్రీనివాస్, తిరుపతి, బాలయ్య, శంకర్, అంజయ్య తదితరులు ఉన్నారు.కోరుట్ల, సెప్టెంబర్ 10: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ కమిషనర్ తిరుపతి, నాయకులు తిరుమల గంగాధర్, అన్నం అనిల్, లక్ష్మీనారాయణ, లక్ష్మీరాజం, రాజరెడ్డి, రజక సంఘం సభ్యులు లింగయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, సెప్టెంబర్10: మండల కేంద్రంతోపాటు అర్పల్లిలో రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. తర్వాత వారు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు ఓడ్నాల సాగర్, తదితరులు ఉన్నారు.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 10: ఐలాపూర్, మాదాపూర్, పైడిమడుగుతో పాటు పలు గ్రామాల్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాయికల్, సెప్టెంబర్ 10: రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

కథలాపూర్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంతో పాటు చింతకుంట, గంభీర్‌పూర్ గ్రామాల్లో చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వేడుకల్లో మండలాధ్యక్షుడు చిలుముల మహేశ్, నాయకులు బాబ శంకర్, శ్రీనివాస్, జలందర్, గంగాధర్, తరి రాజం, రవి, మహిపాల్, లింగారెడ్డి, మహేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వీర వనిత చాకలి ఐలమ్మ: కలెక్టర్

జగిత్యాల, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కలెక్టర్ బీ సత్యప్రసాద్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. వేడుకల్లో అదనపు కలెక్టర్ పీ రాంబాబు, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, డీపీవో రఘువరన్, తదితరులు ఉన్నారు.

జగిత్యాల: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ బీ సత్యప్రసాద్

ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

జగిత్యాల, సెప్టెంబర్ 10: రాబోయే ఐదు రోజుల్లో తేలికపాటి వర్షం కురుస్తుందని పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం నోడల్ అధికారి డాక్టర్ జీ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పగటి ఉష్ణోగ్రత 30-39 డిగ్రీల సెల్సియస్, రాత్రి (కనిష్ట) ఉష్ణోగ్రత 22-24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు కావచ్చన్నారు. గాలిలో తేమ ఉదయం 81-93, మధ్యాహ్నం 61-60 శాతం మధ్య ఉండవచ్చని తెలిపారు. నైరుతి దిశ నుంచి గాలులు సరాసరి గంటకు 17-18 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గొండుగూడెం గ్రామస్తులు

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గూడెం ప్రజలు

జగిత్యాల, సెప్టెంబర్ 10: బీర్‌పూర్ మండలం మంగెల అనుబంధ గ్రామమైన గొండుగూడెం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటయ్యేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీస్‌లో గ్రామస్తులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ కేడీసీసీ జిల్లా సభ్యుడు ముప్పాళ్ల రాంచందర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు శారద నరేందర్, మహిపాల్‌రెడ్డి, మారుతి, నారపాక రమేశ్, హరీశ్, రామచంద్రం, భీంరావు, జలపాతి, శ్రీనివాస్, లక్ష్మణ్, మానుకు, ప్రవీణ్, వినోద్, తదితరులు ఉన్నారు.

జడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన కలెక్టర్

మల్యాల, సెప్టెంబర్ 10: రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మేజర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈక్రమంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 16వార్డులు ఉండగా పోలింగ్ ఒకే పాఠశాలలో నిర్వహించడం సాధ్యంకాదన్నారు. జడ్పీ బాలుర పాఠశాలతోపాటు సమీపంలోని మరో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ఎంపిక చేయాలని సూచించారు. అనంతరం జడ్పీ స్కూల్ ప్రాంగణంలోని ప్రైమరీ స్కూల్‌లో నాలుగో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఆయన వెంట జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో పులి మధుసూదన్, మల్యాల తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ఆర్ఐ తిరుపతి, ఈవో శ్రీకాంత్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

కథలాపూర్, సెప్టెంబర్ 10: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ కోరారు. మంగళవారం కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 59కులాల న్యాయపరమైన పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీలను ఎస్సీ వర్గీకరణ ప్రకారం చేపట్టాలన్నారు. దేశంలోనే మొట్టమొదటగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. ప్రభుత్వం త్వరగా వర్గీకరణను అమలు చేసి ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, అధికార ప్రతినిధి బెజ్జంకి సతీశ్, నాయకులు కిషన్, రాజేశ్, తెడ్డు గంగాధర్, పాలెపు సంజీవ్, ప్రశాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఫేక్‌ఫోన్ కాల్‌తో కలకలం

కథలాపూర్, సెప్టెంబర్ 10: 'మీ అమ్మాయి బ్యాగులో ఉన్న గంజాయి పోలీసుల తనిఖీలో దొరికింది'.. అంటూ కుటుంబ సభ్యులకు ఫేక్ ఫోన్‌కాల్ రావడం మండలంలోని ఓ గ్రామంలో మంగళవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక కోరుట్లలో ఇంటర్ చదువుతోంది. రోజు మాదిరిగానే మంగళవారం బస్సులో కళాశాలకు వెళ్లింది. బాలిక తల్లికి ఆగంతకుడు ఫోన్ చేసి మీ అమ్మాయి బ్యాగులో గంజాయి పోలీసుల తనిఖీల్లో దొరికిందని చెప్పడంతో వారు ఆందోళనకు గురయ్యారు. కొద్ది సేపు ఉత్కంఠ నెలకొన్నది. సమీపంలో ఉన్నవారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఫోన్‌నంబర్ ఆధారంగా ఆరా తీసి.. అది ఫేక్ ఫోన్‌కాల్ అంటూ తేల్చడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కు ప్రజలు స్పందించవద్దని ఎస్ఐ నవీన్‌కుమార్ సూచించారు.

యువత అగ్నివీరులుగా ఎదగాలి

జగిత్యాల/జగిత్యాల రూరల్, సెప్టెంబర్10: యువత అగ్నివీరులుగా ఎదగాలని.. ఎయిర్‌ఫోర్స్‌లో వాయుసేన అగ్నివీరులుగా గొప్ప అవకాశాలు ఉన్నాయని సార్జెంట్ అమిత్ గోస్వామి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పొన్నాల గార్డెన్‌లో కలెక్టర్, ఉపాధికల్పన అధికారి ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్ అగ్నివీరుల ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్‌ఫోర్స్ అధికారి అమిత్ గోస్వామి మాట్లాడుతూ, ఇంటర్ పాసై 17నుంచి 21ఏండ్ల లోపు వయసున్న వారు అగ్నివీరులుగా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. బాలుర కోసం వచ్చే ఏడాది జనవరి 14, 15తేదీల్లో, బాలికల కోసం జనవరి 18న సికింద్రాబాద్‌లో అగ్నివీర్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. అగ్నివీరుల ప్రవేశ పరీక్ష, దేహదారుఢ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. క్విజ్ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్యవతి, ఉన్నత విద్యాశాఖ జిల్లా సమన్వయకర్త ప్రొఫెసర్ అశోక్, డీఐఈవో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్సీసీ అధికారి లెఫ్టినెంట్ రాజు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు ఆహ్వానం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్10: ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఉపకార వేతనాలు పొందడానికి జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు ఈ పాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఉపకార వేతనాలు కావాల్సినవారు, ఈ ఏడాది రెన్యువల్ చేసుకునే వారు డిసెంబర్ 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

రాయికల్, సెప్టెంబర్ 10: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ప్రసాద్‌రావు కోరారు. మంగళవారం వారు కిష్టంపేట, అల్లీపూర్, కస్తూర్బాగాంధీ విద్యాలయం, ఆలూరు, రాయికల్, పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇక్కడ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వరశర్మ, ఎస్ గంగాధర్, కస్తూర్బాగాంధీ విద్యాలయ ఎస్ఓ శోభారాణి, ఉపాధ్యాయులు, ఉన్నారు.

అంజన్న సన్నిధిలో యాదగిరిగుట్ట ఈవో

మల్యాల, సెప్టెంబర్ 10: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల సాధారణ రద్దీ నెలకొన్నది. స్వామి వారిని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో భాస్కర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో రామకృష్ణారావు, స్థానాచార్యులు కఫీందర్ స్వాగతంపలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ప్రాకార మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. ఇక్కడ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ప్రధాన అర్చకుడు రామకృష్ణ, అర్చకులు మారుతీప్రసాద్, రామచంద్రప్రసాద్, పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేస్తోంది

నాయకులతో కలిసి మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

- హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, సెప్టెంబర్10: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, ఎమ్మెల్యేల అనర్హత కేసుపై హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఫిరాయింపులకు వ్యతిరేకమన్న రాహుల్‌గాంధీ ఆలోచనలకు.. రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. పార్టీలు మారిన ఎమ్మెల్యేలను నాడు రాళ్లతో కొట్టాలన్నవారే.. నేడు ఫిరాయింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాడు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యాంగబద్ధంగా చేర్చుకున్నారే తప్పా.. మీలాగా అర్ధరాత్రి దొంగల్లా చేర్చుకోలేదన్నారు. హైకోర్టు తీర్పు మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజల పక్షాన స్పీకర్‌కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నేతలు కమలాకర్‌రావు, పడిగెల గంగారెడ్డి, బొలిశెట్టి గంగారెడ్డి, తిరుపతి, ఆసిఫ్, రూరల్ మండల యూత్ అధ్యక్షుడు సదానందం, ప్రధాన కార్యదర్శి బాలే చందు, చలిగల్ గ్రామశాఖ అధ్యక్షుడు పూదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉంటా

- కొత్త నాయకత్వానికి నాంది పలుకాలి
- అల్ఫోర్స్ అధినేత వీ నరేందర్ రెడ్డి

జగిత్యాల, సెప్టెంబర్10: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉంటున్నానని.. జగిత్యాల బిడ్డగా తనను ఆదరించి.. కొత్త నాయకత్వానికి నాంది పలకాలని అల్ఫోర్స్ అధినేత వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని హరిహర హోటల్‌లో మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల బిడ్డగా మొదలైన తన ప్రస్థానం.. 34ఏళ్లుగా సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతుందని చెప్పారు. 1991లో అల్ఫోర్స్ విద్యాసంస్థను ప్రారంభించానని, ఉత్తర తెలంగాణలో 60కి పైగా విద్యాసంస్థలను రాజకీయాలకు అతీతంగా నడుపుతున్నట్లు చెప్పారు. ఏ పార్టీ టికెట్ ఇచ్చినా.. ఇవ్వకున్నా.. పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తానని తెలిపారు. తనకు అవకాశం ఇస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు కృషి చేస్తానన్నారు.

కళాశాలలకు సౌండ్ సిస్టం బహూకరణ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పోర్టబుల్ సౌండ్ సిస్టంను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వీ నరేందర్‌రెడ్డి బహూకరించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నరేందర్‌రెడ్డిని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ దాసరి నాగభూషణం, ఆలియా మక్సూర్ సిబ్బంది సన్మానించారు.

జగిత్యాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సౌండ్ సిస్టం అందజేస్తున్న అల్ఫోర్స్ అధినేత వీ నరేందర్‌రెడ్డి

వాటర్ డిస్పెన్సర్, కుర్చీలు ప్రదానం

మల్యాల, సెప్టెంబర్10: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి వాటర్ డిస్పెన్సర్‌తో పాటు పలు కుర్చీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డిని ప్రిన్సిపాల్ శివరామకృష్ణకు సత్కరించారు.

ఉచిత వైద్య శిబిరం

రాయికల్, సెప్టెంబర్ 10: రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి దవాఖాన వైద్యులతో పట్టణంలోని బాలుర పాఠశాలలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 265మందికి కంటి పరీక్షలు చేయగా, 84మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించి 44మందిని దవాఖానకు తరలించారు. ఇక్కడ తహసీల్దార్ ఖయ్యూం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్, వైద్యులు ఉదయ్‌కుమార్, సబీర్ మహ్మద్, ప్రభాకర్, లయన్స్ క్లబ్ మాజీ డీసీలు మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేశ్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్ ఉన్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 10: జగదేవ్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఇక్కడ హెచ్ఎం సురేంద్రస్వామి, మెడికల్ ఆఫీసర్ లవకుమార్, డా స్వప్న, ఏఎన్ఎం అనురాధ, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్10: పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని సీడీపీవో మమత పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా మంగళవారం జగిత్యాల రూరల్ ప్రాజెక్ట్ తాటిపల్లి సెక్టార్ నర్సింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. పోషకాహారం గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఎంపీవో రావిబాబు, సూపర్‌వైజర్ లావణ్య, ఏఎన్ఎం శకుంతల, కార్యదర్శి సురేశ్, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, లత, తదితరులు ఉన్నారు.

వన నర్సరీ పరిశీలించిన డీఎఫ్ఓ

మల్లాపూర్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని దుబ్బగట్టు ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన నర్సరీని డీఎఫ్ఓ రవిప్రసాద్ మంగళవారం పరిశీలించారు. నర్సరీలోని మొక్కలు, సంబంధిత రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎఫ్ఆర్వో భూమేశ్, డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ, బీట్ అధికారి వాసీం, తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్10: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగామ్ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేటలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులకు పరీక్షలు చేశారు. ప్రతిఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ, మలేరియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జైపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు.

నటరాజ్ థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన 35ఫీట్ల వినాయకుడు

శ్రీ చైతన్య యూత్ అంగడి బజార్ ఎదురు వీధిలో..

శక్తి సేనయూత్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి రూపంలో..

కల్కిసేనయూత్ ఆధ్వర్యంలో శివనగర్‌లో..

స్వస్తిక్ యూత్ ఆధ్వర్యంలో బోగవాడలో..

వెరైటీ గణనాథులు

గణేశ్ నవరాత్రోత్సవాలు జిల్